Postal Regd. No. VSP-142/07-09

✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly

Head Office : 17-108, Sanjay Gandhi Colony,
Hanumanthavaka Junction,
opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

RNI APTEL /2006/17980
e-mail: christavanaadu1@yahoo.co.in

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 2 సంచిక : 5 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 అక్టోబర్ 16-31 పేజీలు : 8 వెల : రూ. 5/-

✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

✶ దేవుడైన యెహోవా
కరుణా వాత్సల్యములు
గలవాడును,
శాంతమూర్తియు,
అత్యంత కృపగలవాడు...



ప్రియమైన దేవుని వారలారా!

ప్రపంచ చరిత్రలో నేటివరకు శాంతమూర్తులుగా పేరెన్నికగన్న వారు అతి తక్కువగానే కనబడుతున్నారనేది వాస్తవదూరం కాదు. కొందరు తమ బ్రతుకులలో ముందు చెడ్డవారుగా కనబడినను తరువాత కాలంలో శాంతమూర్తులుగా జీవించినట్లు చరిత్రలో చూడగలం. శాంతమూర్తులుగా లోకాన ఎందరు గుర్తింపబడినను వారందరిలోను శాంతమూర్తిగా మన ప్రభువైన యేసుక్రీస్తుదొక ప్రత్యేక శైలిగా గుర్తించవచ్చు. ఒక వ్యక్తిని ఎవరైనా శాంతమూర్తిగా గుర్తించాలంటే ఎన్నో ప్రత్యేకతలు కనబర్చాలి. అయినను లోకులచే శాంతమూర్తిగా గుర్తింపబడుట కష్టం. మన ప్రభువైన యేసుక్రీస్తును శాంతమూర్తియని నిరూపించు లేఖనాలను బైబిలునందు చూస్తూ తెలుసుకుందాం. ఈ శీర్షిక మొదటనే ఒక లేఖనాన్ని చూశారు. ఆ లేఖనం ఆయనను శాంతమూర్తియని అంటుంది. కాబట్టి ఆయనను శాంతమూర్తియను తెలియజేయు అంశాలకు సంబంధించిన

2లో...

మినిస్ట్రీలు చేస్తున్నదేమిటి? చేయవలసినదేమిటి?

క్రీస్తా...? వాస్తా...?

7 లో...

సంఘాలలో... బోధకుల- విశ్వాసుల పాత్ర

చాకిరేవు

5 లో...

దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

3 లో...

చిన్న పత్రికల సమస్యలపై జాతీయ స్థాయి సదస్సు



క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: విశాఖపట్నం నుండి వెలువడుతున్న పీరియాడికల్స్ మరియు స్మాల్ న్యూస్‌పేపర్స్‌కు డి.ఐ.పి.ఆర్, డి.ఎ.వి.పి లతో పాటు లాండ్ అక్విజేషన్, టెండర్ నోటీసులతో సహా అన్ని రకాల రాష్ట్ర, కేంద్రప్రభుత్వ ప్రకటనల కేటాయింపు- అక్రిడిటేషన్ జీవోలో మార్పులు- జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు- సమాచార శాఖలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం నిమిత్తం విశాఖ స్మాల్ న్యూస్ పేపర్స్ & పీడియాడికల్స్ ఎడిటర్స్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం అక్టోబర్ 6-7 తేదీలలో చిన్నపత్రికలు మరియు మధ్యతరహా పత్రికల పాత్ర అనే అంశంపై హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి సదస్సులో పాల్గొని చర్చించారు. ఈ దిగువన పేర్కొన్న విధంగా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి అసోసియేషన్ తరపున అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కస్తూరి రావు, పి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. విశాఖపట్నం కేంద్రంగా విశాఖ స్మాల్‌న్యూస్‌పేపర్స్ & పీరియాడికల్స్ ఎడిటర్స్ అసోసియేషన్ గత సంవత్సర కాలం కిందట ఏర్పడి, పీరియాడికల్స్, స్మాల్ న్యూస్‌పేపర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వాటి అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ వార్తాపత్రికల పబ్లిషర్స్, జర్నలిస్టుల కోసం ప్రభుత్వం చేపట్టిన రాయితీ, సంక్షేమ పథకాలు తగినస్థాయిలో అమలుకావడం లేదు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల ప్రకటనలు (అడ్వర్టయిజ్‌మెంట్) కేటాయింపు, ప్రభుత్వం కార్యక్రమాలకు ఆహ్వానం - సమాచారసేకరణలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పత్రి కలపట్ల తక్కువ భాగం కనబరుస్తున్నారు.

నిజానికి విశాఖపట్నం కేంద్రంగా వెలువడుతున్న పీరియాడికల్స్ & స్మాల్‌న్యూస్‌పేపర్స్ విలువైన సమా చారాన్ని, వార్తావిశేషాలను, ప్రభుత్వ కార్యాక్రమాలు - పథకాలను ప్రచురిస్తూ సమాచార రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం పీరియాడికల్ పత్రికలకు కేవలపాక అక్రిడిటేషన్ మాత్రమే మంజూరు చేయడం వలన, బస్‌పాస్ సదుపాయం కేవలం ఆ జిల్లాకు మాత్రవే పరిమితం చేయడం వలన రాష్ట్రవ్యాప్త సమాచారాన్ని సేకరించడంలో ఇబ్బందులు, అక్రిడిటేషన్ జీవోల అధికపేజీల నిబంధనలవల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పీరియాడికల్స్, స్మాల్ న్యూస్ పేపర్స్ కోసం డిఐపిఆర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం, డిఎవిపి ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు కేటాయిస్తు న్నప్పటికీ అదే రకంగా పీరియాడికల్స్‌కు తగిన స్థాయిలో కేటాయించకపోవడం వలన వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

విశాఖపట్నంలో అనేక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు ఉన్నప్పటికీ వాటి నుండి ఈ పత్రికలకు ప్రకటనల ద్వారా సహకారం, సమాచారం అందించేందుకు ఆహ్వానాలు అందడం లేదు. రాష్ట్రప్రభుత్వ ప్రకటనలు పత్రిక స్థాపించి, ఆర్ఎన్ఐ నెంబర్ పొందిన ఏడాదిన్నర తరువాతనే కేటాయించాలన్న జీవో వలన స్మాల్ న్యూస్‌పేపర్స్ & పీరియాడికల్స్ మరింత ఆర్థిక ఇబ్బందులలో కూరుకుపోయే ప్రమాదముంది. గతంలో

(2లో...)

యుపిఎఫ్ పరిచర్య వివరాలు

8లో...

ఎం.ఎ.పాల్ ఆర్టికల్ వివరాలు

2లో...

భౌతిక-శాస్త్రంలో నోబెల్

పీటర్ గ్రూన్‌బెర్గ్ (జర్మనీ)



ఆల్బర్ట్‌ఫెర్ట్ (ఫ్రాన్స్)

ఆల్బర్ట్‌ఫెర్ట్ (ఫ్రాన్స్), పీటర్ గ్రూన్‌బెర్గ్ (జర్మనీ) భౌతిక శాస్త్రంలో 2007 సంవత్సరపు నోబెల్ బహుమతిని గెలుచుకున్నారు. సమాచార రంగంలో మినియేచర్ డిస్క్ రూపకల్పనలో వారు చేసిన కృషికి ఈ బహుమతికి ఎంపికయ్యారు. ఫెర్ట్(69), గ్రూన్‌బెర్గ్ (68) కనుగొన్న జిఎంఆర్ (జెయింట్ మాగ్నెటిక్ రెసిస్టెన్స్) సిద్ధాంతం నానో టెక్నాలజీ రంగంలో అనూహ్య పరిణామాలను తెచ్చింది. వీరిరువురూ విడివిడిగా 1988లో ఈ సిద్ధాంతాన్ని కనిపెట్టినా సంయుక్తంగా బహుమతిని గెలుచుకున్నారు. ఈ పద్ధతిలో తయారైన చిన్న డిస్కులు మరింత సమాచారాన్ని నిల్వచేసేందుకు అనువుగా వున్నాయి. ఇది సమాచార సాంకేతిక రంగంలో ఉపయుక్తంగా మారింది.

✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

✶ అబద్ధమాడు పెదవులు యెహోవాకు హేయములు

(మొదటి పేజీ తరువాయి...)

లేఖనాలను ధ్యానిస్తూ సాగుదాం! మనషులు శాంతమూర్తులుగా ఎప్పుడు గుర్తించబడతారని గ్రహించాలంటే ఎన్నో విషయాలు ఆలోచించాలి.

ప్రియులారా! ఎవరైనా మనల్ని కొంత బాధిస్తే భరించగలం. కొంత విమర్శను తట్టుకోగలం. కొంత దూషణను సహించగలం. మన యెడల ఎవరైనా విధంగా ప్రవర్తిస్తే సహించేంత శాంతము మనదగ్గరుంటుందనుట అనుమానమే. బాధించుటను, విమర్శించుటను, దూషించుటను, అతిగా అనుభవిం చినను అవన్నియు శాంతముగా భరించిన వ్యక్తే మన ప్రభువైన యేసుక్రీస్తు. చరిత్రలో అనేకుల జీవి తాలను మనం విశ్లేషిస్తే యేసుక్రీస్తు జీవితం ఎంతో భిన్నంగా కనబడ్తుంది. ఎవరూ అనుభవించనటువంటివెన్నో శ్రమలు ఆయన బ్రతుకుకాలంలో అనుభవిం చినను ఎవరినీ ఏమీ అనని శాంతవర్తనునిగా బైబిలునందు ఆయన కనబడతారు. ఎవరైనా పొగడ్తలను ఎక్కువగా ఇష్టపడతాం. ఆ పొగడ్తలు కూడా అతి అయితే అయిష్టమనిపిస్తుంది.

యేసుక్రీస్తు యొద్దకు దయ్యము పట్టిన ఒక మూగవానిని తీసుకొని కొందరు వచ్చారు. ఆయన వానిని బాగు చేశారు. దీన్ని చూసిన ఆనాడు అక్కడున్న జనసమూహములు ఆశ్చర్యపడిరి. కానీ పరిసయ్యుల తెగవారు ఆయనకు వ్యతిరేకులై దయ్యములకు అధిపతియని అందు కారణంగానే ఆయన దయ్యము లను వెళ్ళగొట్టుచున్నాడని పలికిరి. ఇంతవరకు మీరు చదివిన వివరణ మత్తయి సువార్త 9 అధ్యాయము 32-34 వరకు గల వచనాలది. యేసు చేసినది ఒక గొప్ప ఉపకారం. అయినను దెయ్యాలకు అధిపతియని బిరుదుఇచ్చారు. మనమే అటువంటి పనిచేస్తే ఎవరైనా మనల్ని అలా అంటే ఊరుకుంటామా? ఆలోచించండి! ఆయన ఊరుకున్నట్లు లేఖనాలు చెప్పున్నాయి.ఆయన శాంతమూర్తి కారా చెప్పండి.

సువార్తా ప్రయాణంలో కానాను స్త్రీ యేసుక్రీస్తు యొద్దకు వచ్చి తన కుమార్తెకు పట్టిన దయ్యాన్ని వదిలించమని వేడుకుంది. తన కుమార్తె బహుబాధపడుచున్నదని విన్నవించింది. ఆయన ఆమెతో ఒక మాట కూడా మాట్లాడలేదు. ఆయన శిష్యులు ఈమె మన వెంట వస్తూ గోల చేస్తుంది కాబట్టి ఈమెను పంపివేయాలని చెప్పారు. ఆయన దేవునిచే ఇశ్రాయేలు యొద్దకే పంపబడ్డారని నిరంతము జ్ఞాపకముంచుకొన్నవారు కాబట్టి కానాను స్త్రీతో ఏమీ మాట్లాడలేదు. ఆ విధంగా లేఖనాలలో గల దేవుని మనసును గౌరవించారు. అయినను కానాను స్త్రీ ఆయనకు మ్రొక్కి మరల మరల అడుగు చుండగా తన "శిష్యులు విసిగినట్లు ఆయన విసుకక" అమ్మా నీ విశ్వాసము గొప్పది. అందువల్ల నీవు కోరినట్టే నీకు జరుగుతుందని చెప్పారు. ఆ క్షణంలోనే ఆమె కుమార్తె బాగయినట్లు బైబిలునందు వ్రాయబడింది.

మత్తయి సువార్త 15 అధ్యాయం 21-28 వచనం వరకూ ఉన్న దాని వివరణే పైన మీరిప్పుడు చదివారు.

(వచ్చే సంచికలో..)

Rev. Dr. M.A. Paul

Founder President:
New Convenant Keepers,Chirist'sChurch
President :
United Christian Association - Visakhapatnam
Chairman:
All IndiaChristian Council,
Visakhapatnam Dist.
Former Deacon - Trinity Lutheran Church

THE DELIBERATE NEED OF OUR NATION AT PRESENT: CIVILIZATION OR EVANGELIZATION?

క్రైస్తవనాడు మొదటి వార్షికోత్సవ ప్రత్యేక సంచికలో **డా॥ ఎం.ఎ.పౌల్** రచన యొక్క భావాన్ని తెలుగులో ప్రచురిస్తే బాగుంటుందని ఎందరో సూచించిన కారణంగా త్వరలో మీ కోసం '**క్రైస్తవనాడు**' సంచికలో ప్రచురించుటకు ప్రయత్నిస్తాము.

– ఎడిటర్

చిన్న పత్రికల సమస్యలపై జాతీయ స్థాయి సదస్సు

(మొదటి పేజీ తరువాయి...)

మాదిరిగానే ఆరు నెలలకే పరిమితం చేస్తేనే న్యాయంగా ఉంటుంది. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించాలనే జీవో హర్షించదగినదే అయినప్పటికీ, ఇది కేవలం అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకే పరిమితం చేయడం వల్ల అక్రిడిటేషన్ పొందని, జర్నలిస్టు వృత్తిని జర్నలిస్టులకే జర్నలిస్టులకు అందరికీ కాకుండా, 2005 సంవత్సరంలో అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకే ఇళ్ళస్థలాలు పరిమితం చేయడం వలన 2006-07 సంవత్సరంలో అక్రిడిటేషన్ పొందిన వారు అధికంగా నష్టపోతు న్నారు. ఈ రకంగా స్మాల్‌న్యూస్‌పేపర్స్ & పీరియాడికల్స్ పబ్లిషర్లు, వాటిల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రప్రభుత్వం మరిన్ని విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం వుంది. దీనికోసం రాష్ట్రప్రభుత్వం, పత్రికా సంఘాలు, జర్నలిస్టుల సంఘాలు, ప్రెస్ అకాడమీ స్పందించి, ఈ దిగువున పేర్కొన్న సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేయాలని విశాఖ స్మాల్‌న్యూస్ పేపర్స్ & పీరియాడికల్స్ ఎడిటర్స్ అసోసియేషన్ విజ్ఞప్తిచేసింది.

General Manager

Plots for Sale

హైదరాబాద్ నగరంలో అద్భుతమైన పది వెంచర్స్ పూర్తిచేసుకుని, విశాఖ మహానగరంలో అడుగిడి, భోగాపురం బస్టాపు, ఎన్.హెచ్-5 ఆనుకొని SBI ఎదురుగా B.T. Roads తో DTCP అప్రూవల్‌తో, 800 ఎకరాలలో స్థాపించిన మిరాకల్ సాఫ్ట్‌వేర్ సిటీదగ్గరలో.... 34x53 మరియు 200 గజముల ప్లాట్లు 6నెలల సులభవాయిదాల పద్ధతిలో రెడీగా అమ్మకమునకు గలవు.

✦ఈ ప్లాట్లకు దగ్గరలో సత్యం, విప్రో మరియు పదకొండు ఇతర సంస్థలు ప్రారంభించబోవుచున్నారు
✦కమీషన్ పద్ధతిలో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను

Prasad's
TOWNSHIPS PVT.LTD
D.No.47-11-3/101st Lane, Easwar Homes,Dwarakanagar, Visakhapatnam-16

Contact
9849457413

మిత్రులు, ఎడిటర్ గారికి, మరుగైన విషయాలను మెరుగైన విషయాలుగా మలచి క్రైస్తవ సంఘలోకానికి విశదపరచుటకై నిరంతరం కృషి సల్పుతూ విడువని ప్రయత్నం, పట్టుదల ఉన్న వాడే దేవునికి ఇష్టుడు అన్నమాట అనుసరించి అలుపెరుగకుండా తన వాగ్ధాటితో 'క్రైస్తవ వేషధారి కంటే దేవుడు లేడనే నాస్తికుడు నయం' అనే నా యొక్క ఆలోచనను ఎందరికో కలంపోటు ద్వారా తనదైన శైలిలో చెప్పడం సంభ్రమాశ్చర్యం. ఇలా నిత్యం దేవునిలో, దేవునితో దేదీప్యమానంగా వెలుగుతూ ఉండాలని ప్రార్థిస్తూ... ఆశిస్తూ...

– ఎ.డేవిడ్‌రాజ్, *□□□., □.□., □.□□., □.□.,* సువార్తికుడు, విశాఖపట్నం

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

కమిషన్‌పై మార్కెటింగ్
చేయుటకు ఆసక్తిగలవారు
వెంటనే సంప్రదించండి.

సెల్: 9346960601,9849134647

గమనిక
✶ గుర్తువున్న వచనాలు
పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

బ్లాక్ & వైట్‌లో	పూర్తి పేజీ	అరపేజీ	పావుపేజీ
ముందర పేజీ	*****	3,500/-	2,000/-
మధ్య పేజీల్లో	5,000/-	2,800/-	1600/-
చివరి పేజీ	8,000/-	4,500/-	2,500/-

కలర్‌లో	పూర్తి పేజీ	అరపేజీ	పావుపేజీ
ముందర పేజీ	*****	8,000/-	4,500/-
మధ్య పేజీల్లో	8,000/-	4,500/-	2,500/-
చివరి పేజీ	16,000/-	9,000/-	5,000/-

వివరాలకు
సెల్ నెం.9346960601,9849134647 9393121588, 9866113513

మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.

క్రైస్తవనాడు పాతపేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి వచ్చిన మొదటి సంవత్సర 24 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

✶ సత్యవర్తనులు ఆయనకిష్టులు

✶ నీతిమంతునికి ఏ ఆపదయు సంభవింపదు

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి :2 సంచిక : 5 అక్టోబర్ 16-31, 2007

☆ ☆ ☆

కృతజ్ఞత కలిగివుండాలి

✶ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి.

లోకంలో కృతజ్ఞత కలిగి జీవించువారు తప్పనిసరిగా కీర్తి పొందుదురు. కృతజ్ఞతలేనివారు ఆ పూట పబ్బం గడుపుకున్నా ఒకనాటికి గుర్తింపులేనివారుగా కనబడకమానరు. కృతజ్ఞత కలిగి ఉండడం అనేది మనిషిని ఉన్నతునిగా చూపుతుంది. ఒకరి ద్వారా మనం మేలు పొందితిమేని అది మన జీవితాంతం గుర్తుంచుకోవాలి. మేలు చేసినవారి యెడల కృతజ్ఞత ఎల్లప్పుడును కలిగి ఉండి నలుగురికి తెలియజేయుట మనకు ఎంతో మంచి చేస్తుంది. తద్వారా మనకు మేలు చేసినవారికి గుర్తింపు తెస్తుంది. ఆ విధంగా ఒకరి యెడల ఒకరు తమకున్న ప్రేమను కనబర్చ వచ్చును. లోకంలో ఉన్న ప్రతిమనిషి ఎవరో ఒకరి ద్వారా తమ బ్రతుకు కాలంలో ఒక మేలైనా పొందకుండా ఉండుట బహుకష్టతరమైన సంగతి. కాబట్టి ప్రతివారు ఒకరి యెడల ఒకరు కృతజ్ఞత కలిగి జీవించాలి. అట్టి చింతన కలవారు వున్న గ్రామం పట్టణానికి పేరు తెస్తుంది. పట్టణంలో ఉంటే దేశానికి పేరు తెస్తుంది. దేశంలో ఉంటే ఆదేశం మిగిలిన దేశాలన్నిటికిని తలామానికంగా వర్ధిల్లుతుందనుట అతిశయోక్తికాదు. కృతజ్ఞతలు చెప్పువారు ఎదుటివారు తమకు మేలు చేయునప్పుడు చెప్పి, తరువాత కాలంలో వారు మేలు చేయకపోతే వారిని వారి కుటుంబాన్ని మరచువారిగా ఉండరాదు. మనకు ఎవరైనా ఒకసారి మేలుచేసినా అది జీవితకాలం మనయెడల మేలుగానే ఉంటుంది గాని కీడుగా ఎన్నటికిని మారదు. అందును బట్టి ఎదుటివారు మనయెడల, మన కుటుంబాల యెడల మేలు చేస్తే ఎన్నటికిని మరువని వారముగా జీవించుదాము. కనబడని దేవుడు మన బ్రతుకులలో అందరికిని తేటగా కనబడునట్లు చేసిన మేలులు అనేకం. వాటన్నింటి విషయమై కృతజ్ఞతలు చెప్పువారముగా జీవించి, మరింత ఆశీర్వదింపబడదాం. లోకాన ఉన్న వారందరు దేవుడు మనకు అనేక మేలులు నిరంతరం అనుగ్రహించుచున్నాడని తెలుసుకోవాలని ఆధ్యాత్మికవాదులు ఎల్లప్పుడును గుర్తు చేస్తూనే ఉంటున్నారు. కనబడే మనుష్యులకు మేలును బట్టి కృతజ్ఞతలు చెప్పితిమా అది మనకు మేలు. దేవునికి ఎల్లప్పుడు కృతజ్ఞతాపూర్వక స్తుతులు చెల్లించితిమా అది అందరకును మేలు. కృతజ్ఞత కలిగి జీవిద్దాం! దైవాశీర్వాదాలు పొందుదాం!! ఆస్తికుల మాట విందాం!!!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

రాజు వై.కె.

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.

ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9346960601,9849134647

దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

17

భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

ఈ శీర్షిక ద్వారా భూమి గురించి ఎన్నో విషయాలను తెలుసుకున్నాం. భూమి ఆవిర్భావానికి కారణం మనిషి. ఎందుకంటే దేవుడు మనమీద ప్రేమ వలన భూమిని, విశ్వాన్ని, అలాగే భూమిమీద మనకు ఉపయోగపడేవి ఎన్నో సృజించారు. అవి మన మేలులకు ఉపయోగపడతాయని దేవుడు చేసారు. ఇవన్నీ కలుగుటకు మనమే కారణం. నాశనం అవుటకు మనమే కారణం. ఎందుకు ఇవన్నీ నాశనం అయిపోతున్నాయని ఒకసారి ఆలోచిస్తే....

సృష్ఠి ఆరంభంలోనే మానవుడు దేవుని మాటను ఉల్లంఘించినందున నరునితో పాటు భూమి కూడా శపింపబడింది. మానవుడు చేసిన తప్పుకు శాపం భూమికి వచ్చింది. అది మొదలుకొని ఇప్పటివరకు వెన్నంటుతూనే వచ్చింది. ఆ శాపం భూమి ఉన్నంతవరకు ఉంటుంది.

✶ఆయన ఆదాముతో- నీవు నీ భార్య మాటవిని - తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్ష ఫలములు తింటివి. గనుక "నీ నిమిత్తం" నేల శపింపబడియున్నది.

ఆదాము దేవుడు తనకిచ్చిన భార్య మాట విన్నాడు గాని దేవుని మాట వినలేదు. దేవుని ఆజ్ఞను అతిక్రమించాడు. శాపానికి లోనైనాడు. ఆతనితో కూడా భూమిని శపింపజేశాడు.

బైబిల్ × సైన్స్

✶నీవు బ్రతుకు దినములన్నియు దాని పంట తిందువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును.

నేటి దినాలలో భూమి పంట పండనందుకు ఎంతోమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. శపింపబడిన నాటి నుండే భూమి గచ్చపొదలను ముండ్ల తుప్పలను మొలిపిస్తుందని దేవుని మాటగా బైబిల్లో చూస్తాం. మానవుడు అక్కడినుండైనా తప్పులు చేయకుండా ఉన్నాడా అంటే లేదు. నేరాలు చేయడం మొదలుపెట్టాడు. సొంత తమ్ముని అన్న చంపడం జరిగిందని బైబిల్లో వ్రాయబడింది.

✶అప్పుడు దేవుడు - నీవు చేసిన పని యేమిటి? నీ తమ్ముని రక్తము యొక్క స్వరము నేలలో నుండి నాకు మొరపెట్టుచున్నది. కావున నీ తమ్ముని రక్తమును నీ చేతిలోనుండి పుచ్చుకొనుటకు నోరు తెరచిన యీ నేలమీద ఉండకుండా నీవు శపింపబడినవాడవు.

భూమి మీద కేవలం నలుగురున్న సమయంలో వారిలో ఒకడు ఒకనిని (అన్నయ్యే తన తమ్మున్ని) చంపినందుకు దేవుడు కయీనును శపించాడు. ప్రారంభంలోనే వారు దేవుని దగ్గరనుండి ఆశీర్వాదం కన్న శాపాలు కూడగట్టుకున్నారు.

దేవుడు మానవులను తన పోలికలో చేసుకున్నది తనలాగ బ్రతకాలని, గాని దేవున్ని మరిచి దెయ్యం రూపంలో మారిపోయి ఇంకా ఇంకా తప్పులు చేయాలని కాదు. తప్పు చేసినవానిని తిట్టేది కొట్టేది కేవలం వాడు మార్పు చెందాలని, అలాగే దేవుడు వారికి శాపాలను ఇచ్చినను వారివెంటే ఎప్పుడూ ఉన్నారు. వారివైపే చూస్తున్నారు. దేవుడు ఎందుకు చూస్తున్నాడంటే వారు మారుతారని. మారలేదు గాని దేవుడే అసహ్యించుకునే పనులు చేసారు.

✶నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయూ ఎల్లప్పుడూ కేవలము చెడ్డదనియు, యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.

(వచ్చే సంచికలో...)

- వై.ఎల్.రవిరాజు

✶యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును

With Best Compliments from...

SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES
SANITORY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phones : (0891) 2715080, 2714780, 2729880, 6455880,
Mobile : 9346668023, 9347088997

✶ భక్తిహీనులు కీడుతో నిండియుందురు

✶ సోమరి ఆశపడును గాని, వాని ప్రాణమునకేమియు దొరకదు

"నీ వాక్యమే సత్యము"

✶ నీవు దేవుడవు గనుక నీ మాట సత్యము

ప్రియులారా! సత్యమునే పలుకవలెను. సత్యమే జయించును. సత్యమే నిలుచును. ఇవన్నీ మనం బడి చదువులనుండి ఇప్పటివరకూ చదువుతూనే ఉన్నాం. వింటూనే ఉంటున్నాం. మరి సత్యం పలికితే ఎందరు సహించగలుగుతున్నారు? నిర్భయంగా యదార్థంగా ఎందరు మాట్లాడగలుగుచున్నారు? ఒకవేళ అలా ఎవరైనా మాట్లాడితే వారికి అనేకులిస్తున్న బిరుదు బ్రతక నేర్వనివారని, సత్యమే చెప్పమన్న వారెందరో చెప్పిన సత్యాన్ని జీర్ణించుకోలేకపోవుట చూస్తున్నాం. అయినను సత్యం పలికినవారే కడకు ఘనతకు పాత్రులగుటయు చూస్తున్నాం. ఎందుకంటే సత్యానికి ఉన్న ఔన్నత్యం అటువంటిది మరి. సత్యం పలకాలంటే సత్యంకోసం నిలబడాలంటే మనం సంపూర్ణంగా నిజాయితీని లోకానికి కనబర్చాలి. సత్యం పలికేవారెవరైనా నిర్భయంగా మాట్లాడతారు. వారి మాటల్లో ఎటువంటి లొసుగు లేదని వారి చేతలను బట్టి గ్రహించవచ్చు. సత్యం పలుకుటకు, సత్యప్రకారం జీవించుటకు అలవాటులేనివారు తమ పబ్బం గడుపుకోవటానికి కుంటిసాకులతో కూడిన అబద్ధాలు చెప్తూ బ్రతికేస్తుంటారు. సత్యాన్వేషకులు, సత్యాన్ని ప్రేమించువారు ఇటువంటి మోసకరమైన మాటతో తమపబ్బం గడుపుకొనువారిని సులువుగా పట్టేయవచ్చు. వారిని దూరంగా నెట్టేయవచ్చు. అలా చేస్తూ తమ కుటుంబాలను చక్కదిద్దుకోవచ్చు. ఎవరైనా సత్యాన్నే ప్రేమిస్తాము అని చెప్పుకొనువారిగా మాత్రమే ఉండక సత్యాన్ని శోధించి తెలుసుకొనుటకు ఇష్టపడాలి. సత్యమన్నది అగ్ని వంటిది. అది రగులుతూ ఎందరికో వెలుగు, వెచ్చదనం ఇస్తుంది. దాన్ని అవుసరమైనదిగా మాత్రమే వాడాలి. వెచ్చగుంది గదా అని పట్టుకుంటే చేతులు కాల్తాయి. సత్యాన్ని ఎవరు ఎన్నటికీ మరుగు చేయలేరు. కొన్నాళ్ళు మరుగుచేసి తమ పబ్బం గడుపుకోగలరేమో కాని ఎల్లప్పుడును మరుగు చేయుట అసాధ్యం. ఆలస్యంగానైనా సత్యం తన ఉనికిని చాటుతుంది. సత్యాన్ని ప్రేమించి పాటించువారిని లోకానికి ఎత్తి చూపుతుంది.

✶అట్టివాడు నాలుకతో కొండెములాడడు. తన చెలికానికి కీడు చేయడు. తన పొరుగువానిమీద నిందమోపడు. అతని దృష్టికి నీచుడు అసహ్యుడు.

సత్యం తన వెలుగును ప్రకాశింపచేసి అసత్యాన్ని పారద్రోలుతుంది. అబద్ధికులు తమ బ్రతుకులను తేటతెల్లంగా లోకానికి చూపించేది సత్యమేనని తెలుసుకుంటారు. సత్యాన్ని ఎవరూ ఎదిరించలేరు. ఎదిరించి నిలువలేరు. కాబట్టి అబద్ధాలతోను, మోసంతోను బ్రతుకులను వెల్లబుచ్చి బ్రతుకుట కన్నా సత్యంతో యధార్థంగా నిర్భయంగా నిర్భీతితో బ్రతుకుటమేలని గ్రహించుకుందాం. మన బ్రతుకులలో అసత్యముతో కూడిన వేవైనా ఉంటే వాటిని పారద్రోలుటకు నేటినుండే సంపూర్ణ సత్యాన్ని ఆచరించుటకు ప్రయత్నిద్దాం. మనతరంలో మనజ్ఞాపకాలు సత్యంతో ఉంచితే తరతరాలవారు వాటిని బట్టియైనా తమ జీవితాలను మలచుకుంటారని ఆశిద్దాము. అబద్ధాలతో ఒకనాటికి ఓడిపోవుట కంటే సత్యముతో గెలుచుట గొప్ప సంగతిని గుర్తించుట ఎంతో అవశ్యం. సత్యాన్ని ప్రేమిస్తూ యధార్థంగా ఉన్నవారి ఆధిక్యతలు దినదినం ప్రవర్ధమానమవుతుంటాయి. దేవుని కన్నులెప్పుడు యధార్థవంతులవైపే చూస్తుంటాయని నీవాక్యమే సత్యమని లోకానికి ఘనంగా ప్రకటిస్తున్న పరిశుద్ధ గ్రంథమైన బైబిలు చెప్తుంది.

✶యెహోవా యధార్థత మీదనే గదా నీవు దృష్టియుంచుచున్నావు.

ప్రియమైన వారలారా! ఇంతవరకు మీరు చదివినదంతయు దైవవాక్కు ప్రేరణకు సంబంధించిన వివరణయే. కాబట్టి సత్యప్రకారం యధార్థంగా ఉందాము. ఉంటే మనకు కలుగు మేలును గూర్చి పరిశుద్ధ గ్రంథం వెలుగులో చూద్దాం.

✶తన యెడల యధార్థ హృదయంగలవారిని "బలపరచుటకై యెహోవా కనుదృష్టి" లోకమందంతట సంచారము చేయుచున్నది.

చూశారా! దేవుని దృష్టి లోకమంతా వెదుకుతుందట. ఆయన దృష్టిలో పడుటయే మేలని మీకు నేను ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందరికి దేవుని వాక్యమే బయల్పరస్తుంది. ఆచరించుటయే ఆలస్యం. దేవుని వాక్యమును గూర్చి మరొక లేఖనం బైబిలునుండి...

✶ *నీవాక్య "సారాంశము" సత్యము.*

బైబిలును, అందున్న దేవుని మనస్సును, మన యెడల ఆయనకున్న తలంపులు ఎరుగుటకు మనం నిత్యం 'దైవానుకూలంగా' బైబిలును ధ్యానింపబద్ధులమైయున్నాము. మన ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాటగా బైబిలునందున్న 'నీవాక్యమే సత్యము' అని బ్రతుకుకాలమంతా గుర్తుంచుకొని మన పిల్లలకు నేర్పుటయే మంచిది. ఆ వాక్యమే మన కుటుంబాలను దైవాశీర్వాదాలకు పాత్రులనుగా చేస్తుంది. భావితరాలకు మన కుటుంబాలే ఆదర్శప్రాయంగా ఉండునట్లు దేవుని చిత్తాన్ని నెరవేరుద్దాము.

✶యదార్థవంతులు ఆయన (దేవుని) ముఖ దర్శనము చేసెదరు.

లోకమును లోకాశలు కలిగినవారు ఓడిపోతారు. యదార్థవంతులు వర్ధిల్లుదురు.

✶యదార్థముగా ప్రవర్తించువాడు నిర్భయముగా ప్రవర్తించును.

అభినందనలు

'క్రైస్తవనాడు' పత్రిక ద్వారా వివిధ ప్రభుసేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభు కృపకు పాత్రులగుతున్నటువంటి వై.కె.రాజు గారికి మరియొకసారి నా హృదయపూర్వక శుభాభినందనలు.

రేలంగి ఫణి, నంది యాడ్స్, 7-112, గ్రంథాలయం వీధి,
ధవళేశ్వరము,తూర్పుగోదావరి జిల్లా

నందిని యాడ్స్ నిర్వహణలు
సినీస్టైల్ నెట్‌వర్క్స్, థర్మాకోల్ మౌల్డింగ్ & సీలింగ్స్,
డిజిటల్ వర్క్స్, టైటిల్ & లోగో డిజైనింగ్,
క్రియేటివ్ యాడ్ వర్క్స్, డెకరేషన్స్ ఇన్ ఎనీ సెలబ్రేషన్స్.

క్రైస్తవులు-బంగారం వాడవచ్చా?

- సైమన్ డేనీ

(గత సంచిక తరువాయి...)

అంటే నీవు దేవుని కంటే నీ శరీరాన్ని, నీ ఆభరణాలను ఎక్కువగా ప్రేమించి, ఎక్కువ సమయాన్ని వాటిమీద, శరీరం మీద గడుపుతుంటే దేవుడికే కాదు, నీ భర్తకు కూడా మండుతుంది! సొలోమోను జ్ఞానమడిగినపుడు, దేవుడు ఐశ్వర్యాన్ని కూడా అనుగ్రహించాడు. దానిలో బంగారవే మొదటిది కాదా? ఆ బంగారాన్ని స్వంతగా వాడుకున్నాడు. భార్యలను బంగారంతో పొదిగాడు. యెహోవా మందిరాన్ని బంగారంతో నింపాడు. దేవుడిచ్చిన దీవెనలు ఎలా వాడుతున్నావన్నది ముఖ్యం. చివరిగా ఈ వచనాలు చదవండి. ద్వితీయో 8.8, 2 దిన 1,12 సామెతలు 10:15,18.11, ప్రసంగి 5:19

ఆత్మీయ జీవితంలో బంగారం కంటే విలువైనవి కొన్ని వున్నాయి. కీర్తన 19:10, 119:72, సామె 3:14, 8:10,19 మొ॥

మరొకటి గుర్తించుకోండి. విలువైన వస్తువులు ఎక్కడ వుంటాయో అక్కడ దొంగలుంటారు, వస్తారు. ఒక్కోసారి అది ప్రాణాంతకం అవుతుంది. అది గుడిలో వున్నా, నీ ఇంట్లో వున్నా, నీ ఒంటిమీద వున్నా...! నీ దేవునికి కావలసింది నీ బంగారం, వెండికాదు – నీవు కావాలి. ముందుగా నిన్ను నీవు సమర్పించుకోవాలి. రోమా 12:1 ఆ తర్వాత నీ సమస్తమూ ఆయనకే చెందుతాయి. వెండి ఆయనకి, బంగారం ఆయనది హగ్గయి 2:8 ఆయనే నీకిస్తాడు. యిది తినకూడదు, అక్కడికెళ్ళకూడదు. ఇది చేయకూడదు, పెళ్ళిచేసుకోకూడదు, ఉద్యోగం చేయకూడదు. పెద్ద చదువులు చదవకూడదు. నోటికి ఏదివస్తే అదే ప్రసంగాల్లో చెప్తుంటారు.

యేసు పుట్టినపుడు బంగారం బహుమతిగా, యిష్టపూర్వకంగా ఇచ్చారు. వారు జ్ఞానులు. తప్పుడు ప్రసంగాలతో విసిగిపోయి, బలవంతంగా, ఇష్టంలేకుండా ఇవ్వలేదు. అలా ఇస్తే దేవుడం గీకరించడు.

చివరిగా దేవుని సేవకులకు దేవుని సేవలో వున్నవారు, దేవుని సేవకొరకు ప్రయాణం చేస్తున్నపుడు గాని, దేవుని పనిమీద బ్రతుకుతున్నపుడు బ్రీఫ్‌కేసుల్లో, పర్సుల్లో, బ్యాంకుల్లో, బ్యాంక్ లాకర్లలో. స్విస్ బ్యాంకుల్లో, పాస్టరమ్మల మెడల్లో బంగారం, వెండి, రాగి ఆభరణాలుండకుండా చూస్కోవాలి. అంతేకాదు స్పేర్ జతబట్టలు, స్పేర్ చెప్పులు, సాక్స్, చేతికర్ర మొదలైనవి కూడా తీసుకెళ్ళవద్దు. విశ్వాసంతో సేవచేసే వారెవరైనా జీతానికి పాత్రులు. విశ్వాసుల బంగారం ఆశించనవసరం లేదు. పేతురు దగ్గరే కాదు అ.కా.3:6 ఏ దేవుని సేవకుని దగ్గర వెండి బంగారాలుండకూడదు. పౌలేకాదు అ.కా.20,33 దేవుని సేవలో వున్న వారెవరైనా సరే సంఘం విశ్వాసులనుండేకాదు మరెవ్వరి దగ్గర్నుండి వెండిగాని, బంగారం గాని, బట్టలుగాని ఆశించకూడదు. అటువంటి ప్రసంగాలు చేయకూడదు. ప్రతీసేవకుడు సంఘంలో వున్న పేదలకు యివ్వడం నేర్చుకోవాలి. అంటే విశ్వాస జీవితంలో ఎంత ఎదగాలో పరీక్షించుకోండి! అ.కా.20 :35 ధనాపేక్షలేనివాడుగా జీవించడం నేర్చుకోవాలి. 1తిమోతీ 3:3 అలాగే వారి భార్యలు పాస్టరమ్మలు కూడా జడలు అల్లుకుని సంఘ విశ్వాసులకంటే ఆకర్షణీయంగా విలువైన చీరలు, చెప్పులు, హేండ్‌బ్యాగ్‌లు, సెంట్లు, క్రీములు, మేకప్‌లు వాడడం "వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక, సాధువై నట్టియు, మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంతరంగస్వభావము మీకు అలంకారముగా ఉండవలెను. అది దేవుని దృష్టికి మిగుల విలువగలది" 1పేతురు 3:3,4 కనుక బోధకులు, బోధకురాండ్రు ముందుగా నేర్చుకుని, చేసిన్తా అప్పుడు బోధలు చేయడం న్యాయంగా వుంటుంది.

పాఠకుల కోరికపై ఈ శీర్షిక మరోసారి...

Best Compliment's



సైమన్ డేని

స్వీడన్ పాటగాళ్ళు "అబ్బా" పాడినపాటలో "నడకకంటే ముందు నాట్యం నేర్చుకున్నాను" అని ఒక మాట వుంటుంది. నిన్ను చూస్తుంటె, నిన్ను చదువుతుంటె నాకదే గుర్తువస్తుంది! నీవు పుట్టి సరిగా సంవత్సరమే అయింది గాని నీమాటలు, నీఆలోచనలు, నీపనులు, నీరచనలు చూస్తుంటే నీవు నడవడం నేర్చుకోకుండా పరుగెత్తడం బాగా నేర్చుకున్నావు. నీకంటే ముందు మన రాష్ట్రంలో ఎన్నో పత్రికలు పురిట్లోనే చనిపోయాయి, మరి కొన్ని నెలలు నిండక ముందే మాయ మయ్యాయి. కాని నీవైతే చాలా ఆశ్చర్యకరంగా సంవత్సరం బ్రతకడ మేకాకుండా, బలంగా, తెలివిగా, ధైర్యంగా ముందుకు ఉరుకుతున్నావు. దీనివెనుక వున్న రహస్యం ఏమిటని నేను తెగ ఆలోచిస్తున్నాను. చివరకు నాకు గుర్తొచ్చింది (ఆ.కా. 5:38)

నువ్వే ఒకసారి చదువుకో, దేవుడు నీపక్షాన్నుండగా నీకు విరోధి ఎవ్వడు? ఒకవైపు వెయ్యి మంది మరోవైపు పదివేలమంది పడ్డా నీవేమీ భయపడనవసరం లేదు. నీవు ఆయన మాట విని, దాని ప్రకారం చేస్తున్నావు గనుక బండమీద కట్టిన యిల్లులా వున్నావనడానికి సందేహం లేదు. వానలు వస్తాయి, వరదలు వస్తాయి, గాలి వీచి నిన్ను కొడతాయి, నీ పునాది గట్టిది గనుక నీవు కంగారు పడనవసరంలేదు.

నీవు దేవుని వాక్యాన్ని ధైర్యంగా చాటించాలంటే పరిశుద్ధాత్మ తోడుండాలి. ఆ.కా.4.31 ఆయన నీతో నున్నాడనే నేను ఋజువు చేసుకున్నాను. చెత్తను కాల్చే అగ్నిలా, బండ హృదయాలను పగులగొట్టే సుత్తిలా, హృదయాలలోనున్న మురికిని చూపించే అద్దంలా, వేషధారులకు ఉదకస్నానం చేయించు దానిలా, చీకటిలో తడుములాడుతున్న వారికి, త్రోవ తప్పినడిచే వారికి వెలుగుగా, దీపంలా, ఆశగొన్న ఆత్మలకు వర్షము, మంచు యిచ్చే తృప్తిని యిస్తూ నీ రచనలతో హృదయాత్మలలో దూరి విభజించి, దురాలోచనలను, దుష్టమనసులను విభజించి ముక్కలుగా చేస్తూ పరిశోధించుకునే తెలివి జ్ఞానాలనిస్తూ, ఈ వాక్యమనే విల్లు, బాణాలను సిద్ధపరచి, సైతానుకు సిగ్గు కలిగేటట్లు బలంగా వాడబడాలని, నీరసించిన ప్రాణాల్ని తెప్పరిల్లచేయాలని, బుద్ధిహీనులకు జ్ఞానం పుట్టించాలని, అవిశ్వాసులకు విశ్వాసాన్ని పుట్టించి, విశ్వాసుల విశ్వాసాన్ని బలపర్చాలని, తప్పుడు బోధల్ని ఖండిస్తూ, దొంగ బోధకుల కళ్ళు తెరిపించాలని, దిగజారిపోతున్న సంఘాలకు జీవం పోస్తూ, మోసపోతున్న విశ్వాసులకు జ్ఞానోదయం కల్గించాలని, నూతన ఉత్తేజం కల్గించేలా నీవు తయారవ్వాలని, కొత్తవిశ్వాసులకు పాలలా, వయసొచ్చిన విశ్వాసులకు బలమైన ఆహారంగా ఉండాలని, ఆత్మీయాకలితో చచ్చిపోతున్న వారికి పరమాన్నంలా, దాహం గొన్నవారికి మధుర మైన పానీయంగా, శత్రువుల్ని స్నేహితులుగా మార్చాలని, సంఘాలమధ్య సహవాసం పెరగడానికి విశ్వాసుల మధ్య డినామినేషన్‌ల మనస్పర్థలు పోడానికి, అందరు ఏకమై క్రీస్తు నామానికి మహిమ తీసుకురావాలని నీ మట్టుకు నీవు కేవలం దేవుని వాక్యం మీద మాత్రమే ఆధారపడి, ఆపాలనే, ఆ రొట్టినే తిని బహుబలంగా ఎదగాలని, యేసుక్రీస్తు వైపు మాత్రమే చూస్తూ, ముక్కుసూటిగా నడవాలని, ఈలోకాశలకు లొంగకుండా, పైనుండి వచ్చే పట్టరాని దీవెనలు పొందాలని, మరో 99సం॥రాలు పూర్తి జీవంతో, యేసుకోసం నిలబడాలని కోరు కుంటున్నాను.

పేద పాస్టర్ల కోసం నీవు ఒక ట్రస్ట్ ప్రారంభించి నీకు వీలైనంత వరకు వారి కుటుంబాలకు సహా యం చేయాలని నేను కోరుకుంటున్నాను. పేదల కు సహాయం చేసేవారు దేవునికి అప్పి చ్చువారు గనుక నీవు ఈపని వెంటనే తలపెట్టాలని ఆశ.

ప్రియమైన క్రైస్తవనాడు, నీకు నా హృదయ పూర్వకాభినందనలు, నీమీద చాల మంచి ఆశలు పెట్టుకున్నాను. ఆ ఆశల్ని నడి యాశలు చేయవని, ఆయన మహిమార్థమే, ఆయన బిడ్డల క్షేమం కొరకు నీవు జీవించాలని కోరుకుంటూ...

✶ శ్రద్ధగలవాని ప్రాణము పుష్టిగానుండును

✶ యదార్థవర్తనునికి నీతియే రక్షకము

చాకిరేవు

- ఎడిటర్

సంఘాలలో బోధకుల - విశ్వాసుల పాత్ర ④

చర్చిలేమో ఘనం- విశ్వాసుల సంఖ్య హీనం - 1

ప్రియమైన దేవుని వారలారా! నేటి దినాల్లో అనేక కట్టడాలు సంఘాలను పేరున వర్ధిల్లుతున్నాయి. విశ్వాసుల సంఖ్య మాత్రం అత్యల్పం. ఎందుకిలా జరుగుతోందని ఆలోచించాలి. ఈ విషయమై "క్రీస్తుని ప్రేమించువారికి" బాధగానే ఉంటుంది. కాపర్లలలో అనేకులు ఏదో ఒక పట్టా బైబిల్ కాలేజీ ద్వారా చేత పుచ్చుకొని బయలు దేరుతున్నారు. పట్టాలేని వారును చాలమంది కలరు. వారు కాపరి అవతారం యెత్తి మునుపు తానెళ్ళిన చర్చిలోని మరియు పరిసర ప్రాంత కాపరుల చర్చిల్లోని విశ్వాసులను తనవైపు త్రిప్పుకొనుట యందు తెగ కష్టపడుతున్నట్లు తెలుస్తుందని, అందరి విశ్వాసులకు గాలం వేయక, కొందరికే గాలం వేస్తారు. అందునా బాగా డబ్బున్న విశ్వాసులనే ఆకర్షించుటకు ప్రయత్నిస్తారు. దానికోసమే అధికసమయం వెచ్చిస్తారు. ఎలాగైతేనేం మొత్తానికి కొందరిని కూర్చుకొని, వారి కాపర్లకు విరోధిగా పరిగణింపబడి సేవంటూ మొదలు పెడ్తారట. ఇక అక్కడ నుండి ఆ కాపరికి ఈ కాపరికి మధ్య విబేధాలు వస్తుంటాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకొనుటయందే తమ సమయమంతా వృధా చేస్తారట! ఆ విధమైన కాపర్లున్న ఏ సంఘమైనా వర్ధిల్లదు. క్రీస్తు నెరుగని వారికి బోధిస్తూ లోకంలో అందరి యెడల ప్రేమ సహనం కనబర్చు కాపర్లే బలమైన సేవ చేయగలరు. అటువంటి కాపర్ల నడిపింపులో విశ్వాసులు ప్రభువునందు వృద్ధి నొందగలరు. అటువంటి సేవాతత్పరత ఉన్న కాపరి నడిపించు సంఘమే అందరిచే ప్రశంసించ బడుతుంది. వారే అనేకుల మనస్సులను క్రీస్తు వైపు త్రిప్పగలరు. క్రీస్తు కొరకు ఆలోచింపచేయగలరు. సువార్త ప్రకటించని ఏ సంఘమైనా, దాని కాపరెంతటి వాడైనా క్రీస్తుకు ప్రయోజనం కానపుడు ఆ సేవ దేవుని దృష్టిలో వ్యర్థమే. సువార్తంటే క్రీస్తుజనన, మరణ, పునరుత్థానాలని లేఖనాలు ఘోషిస్తున్నాయి. అవి విశ్వాసులకు కొంతమట్టుకైనా తెలుస్తాయి. కాబట్టి విశ్వాసుల ఇండ్లంట తిరిగి బోధిస్తే అది సువార్త కాదు. అది విశ్వాసులను క్రీస్తులో బలపరచుట మాత్రమే. క్రీస్తు జనన మరణ పునరుత్థానాలను ఎరుగని వారికి వాటిని గూర్చి బోధించుటయే సువార్తని గ్రహించాలి. ఆలాగున శ్రమించు ఏకాపరియైనా వర్ధిల్లుతాడు. తద్వారా సంఘంలో విశ్వాసులు వర్ధిల్లుతారు. వారున్న ప్రతిప్రాంతం వర్ధిల్లుతుంది. వెళ్ళిన ప్రతిచోటా గౌరవించ బడతారు. అలా అందరిలో గౌరవం పొందాలంటే మన బోధల్లో పరమత దూషణలుండరాదు. ఎదుటివారికి సంబంధించిన విశ్వాసాన్ని గాని, వారిచే పూజింపబడువాటిని గాని కించపరచునట్లు మాట్లాడరాదు. అలా ఎవరైనా మాట్లాడితే వారికి బైబిలు నందున్న లేఖనాలు అర్థంకాలేదని మనం సుళువుగా గ్రహించవచ్చని బైబిలు పండితులు చెప్తారు. కాపర్లలో కొందరైతే క్రైస్తవులమైన మనం ఆచరించవలసిన అవసరంలేని వాటిని ఆచరిస్తుంటారు. క్రైస్తవేతరుల ఆచార వ్యవహారాలను పాటిస్తూ పర్వాలేదని విశ్వాసులను కూడా ఆచరించునట్లు చేస్తుంటారు. ఇదెంతమాత్రము హర్షించదగిన పరిణామం కాదు. బైబిలునందు దేవుడు వారి ఆచారములను అభ్యసింప వద్దన్నారు. అంటే నేర్చుకోవద్దని చెప్పారు. నేర్చుకొనుటకే దేవుడు ఇష్టపడుటలేదని లేఖనం చెప్తుంది. నేర్చుకొంటేనే కదా ఆచరించగలరు. వారి ఆచార వ్యవహారాదులను గౌరవించమన్నారు దేవుడు. అంటే అగౌరవ పర్చవద్దని అర్థం. అంతేగాని ఆచరించమని దేవుడు చెప్పలేదని గ్రహించండి. పెళ్ళిళ్ళలోను ఇదేతంతు. క్రైస్తవులమైన మనకిది తగునా అంటే పర్వాలేదు బ్రదర్ అంటూ సమర్థింపు మాటలే ఆడతారు గాని సరిచేసుకొనుటకు ఇష్టపడని వారిని ఎందరినో చూశామని వాక్యాన్ని ప్రేమించు క్రైస్తవులు వేదన చెందుతున్నారు. ఇతరుల పెళ్ళిలో జరుగు చాలా కార్యక్రమాలు షరా మామూలుగానే క్రైస్తవ వివాహాల్లో కూడా కన్పడుట మనకు తెలియని సంగతేంకాదు. ఇంకొందరైతే మరీ ముందుకెళ్ళి భారతదేశ రాజ్యాంగాన్ని లేక చట్టాన్ని గౌరవిస్తున్నా మంటూ మూడు ముళ్ళు వేయిస్తుంటారు. ఇదేం చోద్యం! మన చట్టంలో ఎక్కడా మూడు ముళ్ళు వేస్తేనే పెండ్లి అయినట్టని వ్రాయబడి లేదని తెలుస్తోంది. మరికొందరేమో మొదటి ముడి తండ్రియైన దేవునిదట! రెండవ ముడి దైవ కుమారుడైన యేసుక్రీస్తుదట!! మూడవముడి పరిశుద్ధాత్మదట!!! ఇవన్నీ బేరీజు వేసికొని చూస్తే అయ్యో అనిపించక మానదు. బైబిలును సక్రమంగా అర్థం చేసుకొను వారికి ఈ వింత చేష్టలన్నీ నవ్వు తెప్పించకమానవు. ప్రభువైన యేసుక్రీస్తు మాటలు వీరికి అర్థమయ్యేది ఇంకెప్పుడు అనిపించకమానదు. పై విధంగా మూడుముళ్ళు వేసి చేసిన పెళ్ళిళ్ళు ఎన్ని విచ్ఛిన్నమగుట లేదు. ఆలోచించండి! అంటే తండ్రీ కుమార పరిశుద్ధాత్మల శక్తి ఆ పెళ్ళిని విచ్ఛిన్నం కాకుండా ఆపలేక పోయిందా అని ఎవరైనా మనల్ని ప్రశ్నిస్తే మన దగ్గర జవాబు ఉంటుందా? వీరి ఆలోచన ల వల్ల దేవుని శక్తిని అందరిలో ప్రశ్నించి నట్లు చేయుట భావ్యముకాదని వారు తెలుసుకోవాలి.

తెలుసుకుందాం!

సైన్స్

- ❖ వ్యాపార పవనాలు ఖండానికి చెందిన లోతట్టు వేడిప్రాంతాల నుంచి వీచడం వలన ఉష్ణమండల ఎడారులలో వర్షపాతం పలుచగా ఉంటుంది.
- ❖ ప్రపంచంలోని రెండవ అత్యధిక ఉష్ణోగ్రత 56.70ల సెల్సియస్ నమోదు చేసిన మృత్యులోయ సోవారన్ ఎడారిలో ఉంది.
- ❖ పర్వత ప్రాంతాలలో నివసించే మానవుల రక్తంలో ఎర్ర రక్త కణాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే అక్కడ వాతావరణ పీడనం తక్కువగా ఉంటుంది. ఆక్సిజన్ కూడా తక్కువగా ఉంటుంది. శరీరానికి కావలసిన ఆక్సిజన్ సరఫరా చేయడం కోసం మానవుల్లో ఎర్ర రక్తకణాలు ఎక్కువౌతాయి. దీనిని "కాంపెన్సేటరీ మెకానిజం" అంటారు.
- ❖ టీ పౌడర్ తేయాకు మొక్క ఆకుల చిగుళ్ళనుండి తయారువుతుంది.
- ❖ కంటి రెటీనాలె ఉండే "రోడోస్పిన్" పర్పుల్" రంగులో ఉంటుంది.
- ❖ బి1 విటమిన్ రసాయనిక నామం "థయామిన్"
- ❖ బి2 విటమిన్ రసాయనిక నామం "రైబో ఫ్లేవిన్"
- ❖ బి3 విటమిన్ రసాయనిక నామం "నియాసిన్"
- ❖ బి6 విటమిన్ రసాయనిక నామం" పైరిడాక్సిన్"
- ❖ బి12 విటమిన్ రసాయనిక నామం "సైనాకోబాలమిన్" అని పిలుస్తారు.

చరిత్ర...

- ❖ విజయనగర సామ్రాజ్యాన్ని క్రీ॥శ॥1337లో స్థాపించారు.
- ❖ హుస్సేన్ సాగర్‌ను నిర్మించినది "ఇబ్రహీం కుతుబ్‌షా"
- ❖ కుతుబ్‌షాహి వంశం క్రీ॥శ॥ 1687లో పతనం చెందింది.
- ❖ కోహినూరు వజ్రాన్ని కొల్లూరు నుండి తయారు చేసారు.
- ❖ హైదరాబాద్ నగర నిర్మాత నిజాం-ఉల్-ముల్క్.
- ❖ మొట్టమొదటి తెలుగు నవల 'రాజశేఖర చరితము"
- ❖ ఈజిప్టు జనాభాలో 95శాతం మంది నైలునదీ లోయలో నివసిస్తున్నారు.
- ❖ భారతదేశపు పునరుజ్జీవన పితామహుడు రాజారామ్మోహన్‌రాయ్.
- ❖ 1885లో వెలువడిన మొదటి రాజకీయ వార్తాపత్రిక 'ఆంధ్రాప్రకాశిక'
- ❖ ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదటి వితంతు వివాహం క్రీ॥శ॥ 1881లో జరిగింది.
- ❖ భారతదేశంలో మొట్టమొదటి వితంతు వివాహం క్రీ॥శ॥ 1856లో జరిగింది.

సిల్లిన్యూస్

- ❖ సంపూర్ణ సూర్యగ్రహణ వేళ సూర్యబింబం చుట్టూ నల్ల బారిన రూపంలో కనిపించే కాంతివలయాన్ని 'కరీనా' అంటారు.
- ❖ ఇరవై ఎనిమిది సంవత్సరాలపాటు ఆహారం లేకుండా జీవించే దారం వంటి పురుగు 'హెమటిడ్'
- ❖ పిచ్చికుక్క కరిచినపుడు రాబిస్ అనే విష క్రిమివల్ల సోకే వ్యాధి 'హైడ్రోఫోబియా'
- ❖ ప్రపంచంలో ఎత్తయిన ఆనకట్టగా ప్రసిద్ధినొందిన బాక్రాడ్యామ్‌ని 'సట్లెజ్' నదిపై నిర్మించారట దాని ఎత్తు 740 అడుగులు.
- ❖ ప్రపంచంలో పెద్ద శాసనసభ (సంఖ్యాపరంగా) 'చైనా' దేశానికి చెందిందట!
- ❖ 1 మెగా బైట్ అంటే 1024 కిలోబైట్లు
- ❖ 1 మెగా బైట్ అంటే 1,048,576 బైట్లు
- ❖ 1 గెగా బైట్ అంటే 1024 మెగా బైట్లు
- ❖ సాస్కం అంటే నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్టవేర్ సర్వీసెస్ కంపెనీస్.
- ❖ మేఘాలలోని నీటి బిందువు సరాసరి వ్యాసం '0.007' సెం.మీ. ఉంటుంది.

✶ భక్తిహీనత పాపులను చెరిపివేయును

డియర్ ఎడిటర్...



'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన ఉత్తరాల్లో లేఖనప్రకారం మమ్మును ఘనపరిచినా లేక హెచ్చరించినా సంతోషంగా స్వీకరిస్తాం. తగు విధంగా స్పందిస్తాం.

ఎల్.రవి, కాకినాడ

దేవునియందు ప్రియమైన దైవజనులు వై.కనకరాజు గార్కి మా కుటుంబం తరపున వందనాలు. మీ కొరకు, పరిచర్య, సేవా, కుటుంబం కొరకు మేము ప్రార్థిస్తున్నాము. మేము ఊరుమారిపోయాము. మా కొత్త అడ్రసుకు తమరు క్రైస్తవనాడు పేపర్లు పంపాలని వేడుకుంటున్నాము. క్రైస్తవనాడు పత్రిక ఎంతో విలువైనదిగా మేము భావిస్తున్నాము.

***జవాబు :** బ్రదర్ ఎల్. రవికి మీరు వ్రాసిన ఉత్తరాలు అందినవి. మునుపటి క్రైస్తవనాడులో మీ ఉత్తరం ఒకటి ప్రచురించాము. జవాబు కూడా అదే పత్రికలో వ్రాసాము. మీకు పంపిన క్రైస్తవనాడు పేపర్లు తిరిగి మా కార్యాలయానికి వచ్చాయి. అందుకు కారణం మీరిప్పుడు వ్రాసిన ఉత్తరం వల్ల తెలిసింది. ఇప్పుడు మీకు క్రైస్తవనాడు పంపుతున్నాం. అందిన వెంటనే తెలియజేయండి. ఎందుకంటే క్రీస్తునందు సహోదరులమైన మన మధ్య అనుబంధం కొనసాగాలని మా ఆకాంక్ష. మీకు ఫోన్ నెంబరు ఉంటే తెలుపగలరు.*

. . . .

పాస్టర్ వై. థామస్

ప్రేమవందనలములతో వ్రాయునది దయతో క్రైస్తవనాడు మెయిలింగ్ లిస్ట్ నందు నా పేరు వ్రాయాలని కోరుతున్నాను. ప్రతి నెల తమరి ఆధ్వర్యంలో నడుపబడుతున్న క్రైస్తవనాడు పేపరు కొరకు ఎదురుచూస్తుంటాను. ప్రార్థనా పూర్వకంగా ఎదురు చూస్తుంటాను. అనేక వందనములతో క్రీస్తుసేవకుడు థామస్.

జవాబు : వై. థామస్‌కు మీరు వ్రాసిన ఉత్తరం అనుకోని పరిస్థితుల్లో నాకు అందింది. ఎలాగననగా మీరు ఉత్తరం బిషప్ డా॥కె.జాన్‌పీటర్ అడ్రసుకు వ్రాసారు. పోస్టుమేన్ వచ్చు సమయానికి నేనక్కడ ఉండుట యాదృచ్ఛికంగా జరిగింది. దీన్నిబట్టి నాకు ఇలా అనేకమంది చేసుండవచ్చని నేను గ్రహించాను. కాబట్టి పాఠకులకు విన్నపం ఏమంటే క్రైస్తవనాడు పేపరు కావల్సినవారు ఎడిటర్ అడ్రసు, ఫోన్‌నెంబర్లకు సంప్రదించాలి. ఎందుకనగా డా॥కె.జాన్‌పీటర్ వారి పరిచర్యలో బిజీగా ఉంటారు. వారికి వ్రాసిన ఉత్తరాలు మాకు ఎలా వస్తాయి. మీకెలా మేము క్రైస్తవనాడు పంపగలం. క్రైస్తవనాడుకు ఒక పేజీ తమ పరిచర్య వివరాలు యుపిఎఫ్ ద్వారా ఇచ్చి సహకరించు వారు మాత్రమే యుపిఎఫ్ ఫౌండర్ & అధ్యక్షులు బిషప్ డా॥కె.జాన్‌పీటర్. ఈ విషయం పాఠకులందరు గమనించాలి. మీకును క్రైస్తవనాడు పత్రికలు పంపుతున్నాం. అందిన వెంటనే ఉత్తరం వ్రాయండి.

. . . .

సిస్టర్ కవిత, ఖరగ్‌పూర్

ప్రభువునందు సహోదరులైన వై.కనకరాజు గార్కి దేవుని కృపతో మేము ఇక్కడ క్షేమము. మీరును క్షేమమని ఆశిస్తున్నాను. మీరు ఖరగ్‌పూర్‌కు వచ్చినపుడు మా ఇల్లు చూశారు. మీరొచ్చినందుకు ఎంతో ఆనందించాము. మీ కుటుంబం, పిల్లల వివరాలు మాకు తెలియవు. దయచేసి తెలుపగలరు. వారికొరకును ప్రార్థిస్తాము పత్రిక పంపండి. ఇక్కడ అనేకమంది తెలుగు వాళ్ళున్నారు. వారందరికిని పరిచయం చేస్తాను. మా కొరకు, మా కుటుంబ దీనస్థితి కొరకు మీరంతా ప్రార్థించాలని వేడుకొంటున్నాను. ఖరగ్‌పూర్ మీరు మరల వస్తే తప్పక కలవగలరు. మీ కోసం చూస్తుంటాము.

జవాబు : కవితా సిస్టర్‌కు, మీ కోసం మేము చాలాసార్లు తలచాము. పాఠకుల ఉత్తరాలు చదివినపుడల్లా అనేక ప్రాంతాలవారికి నన్ను పరిచయం చేసి నమ్మకమైన వాడనుగా ఎంచి తన పరిచర్యలో వాడుకొంటున్న ప్రభువైన యేసుక్రీస్తుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తుంటాను. మీ కొరకు మీ కుటుంబం కొరకు ప్రార్థిస్తాను. ప్రభువు చిత్తమైతే మీరు అత్యధికంగా ఆదరింపబడాలని ఆశిస్తున్నాను. పత్రికలు పంపుతాను, అందిన వెంటనే ఉత్తరం ద్వారా తెలియజేయండి. మా కుటుంబ వివరాలు అడిగారు నాకు ముగ్గురు పిల్లలు ఒకపాప పెళ్లయింది మెదక్‌లో ఉంటుంది. ఆమెకు ఈ మధ్యనే బాబును ప్రభువను గ్రహించారు. తరువాత నాకు ఇద్దరు అబ్బాయిలు. పెదబాబు క్రైస్తవనాడుకు సంబంధించిన డిటిపి వర్కుతోబాటు యువతకు అమూల్యమైన, ఆకర్షణీయమైన "దేవునిజ్ఞానం- మానవ విజ్ఞానం" మరియు "తెలుసుకుందాం" శీర్షికలు వ్రాస్తారు. చినబాబు కంప్యూటర్ హార్డ్‌వేర్ చేసి, విశాఖలోనే ట్రైనింగు అవుతున్నారు. క్రైస్తవనాడుకు పైన, క్రింద వున్నవాక్యాలు వ్రాస్తారు. పరిచర్యలోను ప్రింటింగులోను మంచి సహకారిగా ఉంటారు. భార్య అయితే నా పరిచర్యలో అనేక విధాలుగా తిరుగుతూ సమాన సహకారిగా ఉంటుంది. మొత్తానికి "మా కుటుంబమంతా" దేవుని పరిచర్యలో భాగస్తులమేనని చెప్పుకొనుట నాకు ఎంతో ఆనందాన్నిస్తుంది. మా పరిచర్యను గూర్చి "వచ్చిచూడుడి" అని అన్ని వేళలా అనగలం. అది ప్రభువైన యేసుక్రీస్తు మా కుటుంబానికి అతి తక్కువ సమయంలో ఇచ్చిన ఆశీర్వాదంగా మేము భావిస్తాము. క్రైస్తవ కుటుంబాలన్నియు ఈ విధంగా అనగలిగే విధంగా ఉండాలని మేమెంతో కోరుతున్నాం. మా కోరికను ప్రభువు మనందరి మేలుల కొరకై మన్నించునుగాక. ఆమెన్ (అట్లవునుగాక)

గమనిక : క్రైస్తవనాడుకు ఉత్తరాలు పంపేటప్పుడు మీ చిరునామా, ఉంటే ఫోన్‌నెంబరు ఖచ్చితంగా వ్రాయవలెను. రిజిష్టర్డ్ పోస్ట్ ఎట్టిపరిస్థితుల్లోనూ పంపవద్దు. మా సమయాన్ని వృథాచేయవద్దని మనవి.

క్రైస్తవులా...? రియల్టర్లా..?

దేవుని సేవకు ఇవ్వబడిన '**ధనంతో తమ ఆధిక్యతను చాటుకొనుటకై**' ఎకరాలకు ఎకరాలు భూమిని కొంటున్న వారు క్రైస్తవులా?
దేవుని కొరకు '**జనాన్ని కూర్చువారే**' క్రైస్తవులు. క్రీస్తు కొరకే విదేశీయులైనా, స్వదేశీయులైనా సహాయమందిస్తున్నారని గుర్తెరగాలి.
ఆస్తులు పెంచుకుంటూ వాటి యందే ఆనందించువారు లేఖనాల ప్రకారం దేవునిని ఎరుగనివారే! సమాజశ్రేయస్సుకు ఉపయోగపడని ఎవరైనా దేవుని గూర్చి బోధించలేరు. బోధతో పాటు సమసమాజాన్ని నిర్మించగలగాలి.
రియల్టర్లలా ఎకరాలకు ఎకరాలను కొని నిరుపయోగంగా ఉంచిన వారిపై కథనాలు క్రైస్తవనాడులో మీకోసం....

త్వరలో

చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!! చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!

త్వరలో...

చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!

అతి సామాన్య స్థితినుండి.... అసామాన్య స్థితికి... ఎదిగిన
ఎందరో క్రైస్తవ, క్రైస్తవేతరుల "జీవనయానం"
మన ఆధ్యాత్మిక, భౌతిక మేలుల కోసం..
చదవండి! చదివించండి! బలపడండి! బలపర్చండి.
– ఎడిటర్

చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!! చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.

✶ గర్వము వలన జగడము పుట్టును

మినిస్ట్రీలు

ధారావాహికం-20

- ఎడిటర్

చేయవలసినదేమిటి?

చేస్తున్నదేమిటి?

✶ ఎవడైనను ప్రభువును ప్రేమింపకుంటే వాడు శపించబడును గాక!

క్రీస్తా...? వాస్తా...?

క్రైస్తవులనుసరించవలసింది క్రీస్తు మార్గాన్ని.... వాస్తుని కాకూడదు!

ప్రియమైన దేవుని వారలారా! నేడు ప్రముఖులుగా చలామణి అగుచున్న క్రైస్తవ నాయకులనిపించుకుంటున్న వారినెందరినో నేనెరుగుదును. ఈ పత్రికా పరిచర్యలో భాగంగా ఆంధ్రా అంతట అనేక ప్రాంతాలలో నేను సంచరించునపుడు విన్న విషయాలు, చూచిన విషయాలు మీతో పంచుకోవాలని ఆశిస్తున్నాను. క్రైస్తవులెందరో నేడు లోకస్తుల మాదిరిగా వాస్తులు పాటిస్తున్నట్లు స్పష్టంగా కనబడ్తుంది. ఎందుకిలా జరుగుతుందని ఆలోచిస్తే దానికి కారణం వీరికి ధనం పెరగడమేనని వినిపిస్తుంది. అందువల్ల లోకంలో ఘనులైన క్రైస్తవేతరులతో సాంగత్యం పెంచుకుంటూ వారిని అనుకరిస్తున్నట్లు కనబడుతుంది. వారితో విజ్ఞోడుగా తిరుగుటవల్ల వారి అలవాట్లు ఆచారాలన్నీ వీరికి అబ్బినట్లు గ్రహించవచ్చు. క్రైస్తవనాయకుల్లో అధికశాతం వారు ఒకప్పుడు ఏమీలేని స్థితినుండి వచ్చిన వారేనన్నది సుస్పష్టం! ఏమీలేనపుడు ఎటువంటి పట్టింపులు ఎవరికిని ఉండవు. క్రీస్తుని నమ్మి ధనంతులైన తరువాత రక్షణ విషయం ప్రక్కన పెట్టినట్లుగానే ప్రవర్తిస్తుంటారు. ధనవంతులైన తరువాత తమ పాత స్థితిని మరచిన వారుగానే అధికశాతం వారు కనబడ్తారు. ఎక్కడాలేని నమ్మకాలు (స్థిరంలేనివి) వీరికి వచ్చేస్తాయి. అందులో కొన్నిటిని మునుపటి సంచికలో వివరించాము. ఈ శీర్షికలో మరో అంశమైన వాస్తును గూర్చి తెలుసుకుందాం. క్రైస్తవుల్లో కొందరైతే వాస్తును గూర్చి మాట్లాడుచు.. వాస్తు అంటే పద్ధతండి! పద్ధతుల్ని ఎవరైనా పాటించవచ్చు అని సమర్ధించుట విన్న మా బోటివారికి చోద్యంగానే అన్పిస్తుంది. క్రీస్తుకు (బైబిలుకు) తెలియని పద్ధతులుంటాయా? పద్ధతులే కాపాడితే వారికిక క్రీస్తుతో ఏంపని? చనిపోయిన తరువాత పరలోకం పొందుటకా? ఆలోచించండి!

ఆలాగున ప్రవర్తించు క్రైస్తవులెవరైనా క్రీస్తువారు కాలేరుసుమా! ఇంకొందరైతే మీరు మరీనండి నోవహుకు దేవుడు కొలతలు చెప్పలేదా? అది వాస్తుకాదంటారా అని ప్రశ్నిస్తుంటారట. ఆలాగున పలుకువారు ఆలోచించాల్సింది ఒకటుంది. నోవహుకు కొలతలు దేవుడు చెప్పాడు. మరి వీరికి ఎవరు చెప్పారు. ఆలాగుననే సోలోమోన్ రాజుకి కూడా కొలతలు దేవుడు చెప్పాడని వ్రాయబడి ఉంది. మరి వీరికి కూడా ఇండ్లను నిర్మించునపుడు, చర్చిలను కట్టినపుడు కొలతలు దేవుడు చెప్పాడా అని ప్రశ్నిస్తే వీరి దగ్గర జవాబుండదు. తూర్పు పడమర ఉత్తర దక్షిణాలు సూర్యుని బట్టి మనం నిర్ణయించుకున్నాం అలాగే మూలలు ఈశాన్యం, ఆగ్నేయం, వాయవ్యం, నైరుతి, వీటివలన మనకు మేలు కలుగుతుందనుట హాస్యాస్పదంగా అనిపించక మానదు. వీటివల్లే మేలు కలిగితే వీటన్నిటిని చేసిన సృష్టికర్తవల్ల మేలు కలుగదా. ఆస్తికులమైన మనం నమ్మేది దేవుడ్నా లేక దేవునిచే మనకు దయచేయబడిన వాటినా. మనం నమ్మవలసింది దేవుని మాత్రమే. క్రీస్తును తెలుసుకున్న తరువాత వాస్తు అంటూ వెంపర్లాడువారు క్రైస్తవులనిపించుకోదగరు. భూమి గోళాకారంగా ఉందని మనకు తెలుసు. వాస్తును నమ్మి ఖచ్చితమైన కొలతలు వేసి కట్టించిన దేదైనా కాలాలు జరుగుచుండగా మార్పులకు లోనై దిశ కొంత మారుతుందనెడిది జగమెరిగిన సత్యం. అలా మారునపుడు దాని ఫలితమంటూ ఉంటే ఫలితం మారుతుందిగా. అందును బట్టి క్రైస్తవులందరును దేవుని శక్తిని బైబిలు ద్వారా తెలుసుకున్నవారే కాబట్టి దేవునినే మహిమ పరచాలి. మనం లోకంలో హెచ్చింపబడుటకైనా తగ్గింపబడుటకైనా కారణం దేవుడేనని తెలుసుకుందాం. క్రీస్తునెరిగియు లోకాచారములను ఆచరించువారు క్రీస్తు యెడల భయభక్తులు లేనివారేనని సుళువుగా చెప్పవచ్చును.

✶పొగరుపట్టిన మాటలాడకుడి అని భక్తిహీనులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను. తూర్పునుండియైనను పడమట నుండి యైనను, అరణ్యము నుండియైనను హెచ్చుకలుగదు. దేవుడే తీర్పుతీర్చువాడు. ఆయన ఒకని తగ్గించును. ఒకని హెచ్చించును.

దేవుని వాక్యము ఇంత ఖచ్చితంగా మన గురించి వ్రాయబడింది. భవిష్యత్తును ఎరిగిన దేవుడు మనందరం ఆయన త్రోవ తప్పకుండా ఉండునట్లు అనేక జాగ్రత్తలు తీసుకున్నాడని ఇటువంటి వచనాలను ధ్యానించుట వల్ల తెలుస్తుంది. పై వాక్యం చదివి గ్రహించిన తరువాత కూడా ఎవరైనా వాస్తు పద్ధతులు పాటించుట వల్లే లోకంలో హాయిగా బ్రతుకుతాం అనుకుంటే అది వారి ఇష్టం. మేమైతే దేవునిని, ఆయన మనకొరకై వ్రాయించి ఇచ్చిన బైబిలునందలి వాక్యాల్ని పరిపూర్ణంగా విశ్వసిస్తాం, ఆచరిస్తాం. మన ఇష్టప్రకారం జీవించుటకు మనం ఉచితంగా అనుభవిస్తున్న గాలి, నీరు, సూర్యచంద్ర వెలుగులు మొదలగునవేవీ మనం చేయలేదు. వాటిని సృష్టించిన వాడే దేవుడని మనం నమ్ముతున్నాం.

అందువల్ల వాటిని అనుభవిస్తున్న మనం ఎల్లప్పుడును దేవునికి ఋణస్థులమేనని గ్రహించుకోవాలి. మన బ్రతుకుకాలంలో వాటిని మనం అడక్కమునుపే ఇచ్చిన దేవుని ఋణం తీర్చుకొనుటకు ప్రయత్నించాలి. ఆయనను గూర్చి మనకు తెలిసిన సత్యాలు తెలియని ఇతరులకు తెలియపరచాలి. అది మన కనీస నైతికధర్మం కాదంటారా? ఆలోచించండి!

✶ప్రధానులతో తన ప్రజల ప్రధానులతో వారిని కూర్చుండబెట్టుటకై ఆయన నేలనుండి దరిద్రులను లేవనెత్తువాడు. పెంటకుప్పల మీద నుండి బీదలను పైకెత్తువాడు.

పై వాక్యం చదివిన సామాన్యులకు సైతం దేవుడే మన క్రియల ద్వారా, మన యదార్ధత ద్వారా మన బ్రతుకులను తన వాక్యం వలన నిర్దేశిస్తున్నట్లు అర్ధమవుతంది.

నిత్యం బైబిలు చదువు క్రైస్తవులకు అర్ధం కాలేదంటే అది వారి అవిధేయతను కనబరుస్తుందనుటలో సందేహమెందుకు? మరొక వచనం చూద్దాం...

✶యెహోవా దారిద్ర్యమును, ఐశ్వర్యమును కలుగజేయువాడు. కృంగజేయువాడును, లేవనెత్తువాడును ఆయనే... లేమి గలవారిని పెంటకుప్ప మీది నుండి లేవనెత్తువాడు ఆయనే.

పై వచనం మన బ్రతుకులను శాసించుట లేదా! ఇప్పుడు చెప్పండి మనకు ఐశ్వర్యమైనా, దారిద్ర్యమైనా కలుగజేయువాడు దేవుడే కదా! మన బ్రతుకులను దేవుని దయయందును, మానవుల దయయందును ఆశీర్వాదకరంగా ఉండునట్లు జీవించుటకై ఆరాటపడదాం. క్రీస్తే అన్నియును అనుగ్రహింప సమర్ధులని గుర్తించండి. లోకాచారాలు మనకేమీ ప్రయోజనకరం కాదని గుర్తెరగండి. క్రీస్తును మించిన ఐశ్వర్యం క్రైస్తవులకేమి ఉంటుంది. క్రీస్తే అంతటా అన్నిటా సమర్ధులని మరవకండి.

✶ఆయన కాలములను, సమయములను మార్చువాడైయుండి...

మన సమయం బాగుండాలంటే ఆయన చిత్తం మన బ్రతుకులలో జరిగించాలి. ఇది క్రైస్తవ జీవితాలకే కాదు గాని దేవుని నమ్మిన వారందరును తెలుసుకోవాల్సిన ప్రాముఖ్యమైన అంశమని గ్రహించాలి.

✶నా నామును బట్టి మీరు నన్నేమి అడిగినను నేను (యేసుక్రీస్తు) చేతును.

పై మాట మన ప్రభువైన యేసుక్రీస్తు పలికినది. కాబట్టి మనం సంపూర్ణంగా అనుసరించవలసింది క్రీస్తు మార్గమే సుమా!

క్రైస్తవనాయకులు, విశ్వాసులకొకమాట!

✶ మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనుపరచుచు ఆయనయందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము.

Bro. **Y.Kanaka Raju**

ప్రియులారా! నేడు ప్రతివర్గానికి ఒక పత్రిక, ఒక టివి ఛానల్ కావాలనే ధోరణి స్పష్టండా కనబడుతుంది. మనకైతే టివి చానల్లు పత్రికలు ఉన్నాయి. వాటిని బలపర్చువారే కరువయ్యారు. క్రైస్తవేతరులైతే ఈ విషయంలో మనకు భిన్నంగాఉండి బలపరిచేవారిగా కనబడ్తున్నారు. వారి వారి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తమ ఉనికిని లోకానికి ఘనంగా తెలియజేస్తున్నారు. మనవాళ్ళలో ఈ విషయంపై పెద్దగా ఆశక్తిలేదని నా అనుభవం చెప్తుంది. ఎందుకూ అని ఆలోచిస్తే నాయకుల లోపం స్పష్టంగా కనబడ్తుందనేది నిర్వి వాదాంశం. మినిస్ట్రీల అధిపతులు, నాయకులు ఎవరైనా కానీవండి వారికేదో క్లిష్ట పరిస్థితులు ఎదురైతేనే మీడియా గుర్తొస్తుంది. అయితే వారు చెప్తున్నదీ ఆలోచింపదగినదే. అదేదనగా నేడు అనేక పత్రికలు పుడ్తున్నాయి. ఏది ఉంటుందో ఏది ఉండదో తెలియట్లేదు. మునుపటిరోజుల్లో మాకొక పత్రికొచ్చేది. మేము ఆదరించాము. తరువాత అది రావట్లేదు. రావట్లేదని మేం చాలా బాధపడ్డాం. ఇలాంటి అభిప్రాయాలే క్రైస్తవనాయకులు, విశ్వాసులు ఎందరో మాతోకూడా చెప్పారు. వారందరికి క్రైస్తవనాడు విన్నపం ఏమంటే.... మీకొచ్చే పత్రిక రిజిస్ట్రార్ ఆఫ్‌న్యూస్‌పేపర్స్ ఇండియా (RNI) వారి అనుమతి పొందిందా? పోస్టల్‌శాఖ అనుమతితో తక్కువఖర్చుతో మీకొస్తుందా? అని ముందుగా చూడాలి. అపుడు కొంత నమ్మాలి. తరువాత పత్రికలో ప్రస్తావించబడుచున్న అంశాలేమిటి అని చూడాలి. **మన ప్రభువైన యేసుక్రీస్తుని ఘనపర్చని ఏపత్రికైనా దేవుని దృష్టిలో గుర్తింపులేనిదేనని తెలుసుకొనుట క్రైస్తవులకు ప్రాముఖ్యమైన సంగతని గుర్తెరగాలి.** పత్రికలో ప్రభువుని ఏవిధంగా ఘనపరుస్తున్నారు. బైబిలుకు పత్రిక వారు ఇచ్చే స్థానమేమిటి. పత్రిక దేశకాలమాన పరిస్థులను తెలియజేస్తుందా. మన కుటుంబానికి ఆశీర్వాదకరంగా ఉంటుందా. మనపిల్లలకు తెలివితేటలు పెపొందింపజేయు శీర్షికలున్నాయా? అన్నివిధాలా ప్రభువుకు మహిమకరంగా ఉందా. మనబ్రతుకులను ప్రభువులో తీర్చిదిద్దుతూ సరిచేయు శీర్షికలున్నాయా. పక్షపాతంలేకుండా అందర్నీ ప్రభువులో నడిపించునట్లు ఖండిస్తూ, సరిచేయు వ్రాతలు అందున్నవా. మొదలగు ప్రాముఖ్యమైన అంశాలు పత్రికలో ప్రస్తావించ బడుచున్నవా లేదా అని చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. అటువంటి ప్రత్యేకతలున్న ఏ పత్రికైనా నిలబడుతుంది. దాన్ని బలపరచవలసిన బాధ్యత మీదే. మీరు కోరు అంశమ్మైదైనా అది భారత రాజ్యాంగానికి లోబడేదైతే క్రైస్తవనాడు ఘనంగా ప్రకటిస్తుంది. క్రైస్తవలోకం ఆధ్యాత్మికంగా ప్రభువులో ఎదుగుటకు ఒక బలమైన సాధనంగా క్రైస్తవనాడు ఉంటుందని ఒకసారి చదివితే మీకే స్పష్టంగా తెలుస్తుందనే నమ్మకం ఎడిటర్‌గా నాకుంది. మీరందరూ ఆదరంచినట్లైతే నేటి దినాల్లో క్రైస్తవనాడు క్రీస్తుని ఘనంగా ప్రకటించు పత్రిక అని వేనోళ్ళ కొనియాడబడునట్లు తీర్చిదిద్దుతాం. మరిన్ని క్రొత్త శీర్షికలతో మీ ముందుంటాం. పక్షపాతం ఏకోశానాలేని పక్షపత్రిక క్రైస్తవనాడు అని జగమెరుగునట్లు మావంతు బాధ్యతమేం సంపూర్ణంగా నిర్వర్తించుటకు ప్రయత్నిస్తాం. మాకొరకు ప్రార్థించుడి.

✶ ఆలోచన వినువానికి జ్ఞానము కలుగును

✶ నీతిమంతుడు తన పొరుగువానికి దారిచూపును

7వ వార్షిక పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో ప్రసంగించిన

బిషప్ డా॥ కె.జాన్‌పీటర్

ప్రసంగిస్తున్న బిషప్ డా॥ కె.జాన్‌పీటర్, ఇన్‌సెట్‌లో ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్.రాజు

విశాఖపట్నం గాజువాకలో

గాజువాక ప్రాంతమందు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినెల ఆనవాయితీగా కూడుకుంటారు. 7 సంవత్సరాలు గడచినందుకు కృతజ్ఞతగా ఈసారి ఫెలోషిప్‌లో ప్రసంగించుటకు వారు బిషప్ డా॥కె. జాన్‌పీటర్‌ను ఆహ్వానించారు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మా ఆహ్వానం మన్నించి వచ్చినందుకు మాకెంతో ఆదరణ సంతోషం కలిగాయని అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. రాజు వినమ్రంగా చెప్పారు. సేవకులను ఇంతగా బలపరుస్తారని మేము ఊహించలేదని చెప్పారు. ప్రసంగం ఆద్యంతం ఘనంగా సాగిందని కూడిన కాపర్లు చెప్పారు. ప్రసంగంలో బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ మనమంతా దుష్టకాలంలో పనిచేస్తున్నామని గుర్తుచేసారు. సేవమీదనే దుష్టుని ఆలోచన ఉంటుందని చెప్పారు. మనమెలా విమోచింపబడి సేవచేస్తున్నామోనని పౌలు గలతీ 1:4 ద్వారా గుర్తుచేస్తూ జాగ్రత్త చెబుతున్నాడు. సేవ అనేక చోట్ల విఫలం అగుటకు కారణం మనమేమి చెయ్యాలో అది చేయలేక పోడవమేనని గుర్తెరగాలి. మనలోనే అనేక కపట సహోదరులుంటారు. ఆనాటి నుండి నేటివరకు వారు ఉంటూనే ఉంటారు. ఇక్కడి సంగతులక్కడ, అక్కడి సంగతులిక్కడకు చేరవేస్తూ సేవను పాడుచేయువారు కూడా ఉంటారు. గనుక సేవలో జాగ్రత్త పడాలి. మనకు సమయం తక్కువ కాబట్టి సేవలో కష్టపడాలి. ఎదుటివారిని గూర్చి ఆలోచించక సేవను గూర్చే ఆలోచించాలి. దేవునినే ఘనపర్చాలి. సూటుబూటుల వల్ల ఘనత రాదని గుర్తించాలి. అసలైన సూటు(కోటు) బైబిలేయని గ్రహించాలన్నారు. బైబిలు ఉంటే మనకు అన్నీ ఉన్నట్లే. లేకపోతే మనకేమీ లేనట్లేనని హితవు పలికారు. దైవాత్మ కలిగి ఉంటే మనము మనుష్యులకు దాసులము కాము. నేడు అనేకమంది 20 దేశాలు తిరిగాము, 30 దేశాలు తిరిగామని గొప్పలు పోతుంటారు. ఆయా దేశాల్లో ఎంతో క్రమశిక్షణ, పద్ధతులు బాగుంటాయని ప్రసంగాలలో చెప్తూ, సమయాన్ని వ్యర్థపరుస్తుంటారు. అవన్నియు మనల్ని రక్షిస్తాయా? ప్రభువులో నడిపిస్తాయా? ఏమిచేయని వాటిని గూర్చి అనవసరపు మాటలెందుకు. సమయాన్ని వ్యర్థ పరచుటెందుకు. మేమెక్కడికి వెళ్ళినా ఎవరిపైనా భారము మోపము. దేవుని సేవకు లెంత గొప్ప వారో, ఎంత గొప్పగా బ్రతకాలో చెప్పడమే నాకలవాటు. బైబిలు నందు అన్నియూ వ్రాయబడ్డాయి. మన కేమీ తెలియదని ప్రభువుతో చెప్పి తప్పించుకోలేము. మనసేవ బలంగా ఉంటే మన దగ్గరకు ఎందరో వస్తారు. అదిచేస్తాం, ఇదిచేస్తాం అని స్థంభములుగా ఉంటా మని భరోసా ఇస్తారు. దాన్ని నమ్మితివా సేవ పాడగుట ఖాయం. వారిని నమ్మి సేవను నిర్లక్ష్యం చేసిన వారెందరో. అలాంటి వారు ఎందరో మీకును తారసపడే ఉంటారు. మీరు, మీసేవ బాగుంటేనే వారికి మీ అవసరం లేకపోతే మీరెవరో వారికి గుర్తే ఉండదు. ఈ విషయమై బైబిలునందు కూడా అపొస్తలులు పౌలుకు, బర్నబాకు తమ కుడిచేతిని ఇచ్చిరని గలతీ 2:9లో చూస్తాం. వారు స్థంభములుగా ఎంచబడ్డారు. పౌలు దగ్గర కొచ్చారు. నేడు కూడా లోకంలో స్థంభాల్లాంటి ఘనులు మీ దగ్గరకు వస్తారు. సేవకుల్ని తమచుట్టూ త్రిప్పుకొందురే గాని సేవను, సేవకుల్ని బలపరచరు. నాటి దినాల్లోనే అనేక మోసపు క్రియలను గూర్చి వ్రాయబడింది. నేటి దినాల్లో మరెక్కువగా జరుగుతు న్నాయి. కాబట్టి సేవకులైన మీరందరూ ఎంతో జాగ్రత్తగా సేవచెయ్యాలి. స్థంభములుగా ఎంచబడిన వారిని గుర్తించి జాగ్రత్త పడాలి. సేవలో అటువంటి వారిని దూరంగా ఉంచాలి. సేవకులను బలపర్చుతూ ఆద్యంతం ఉద్వేగభరితంగా ఆశీర్వాదకరంగా తన ప్రసంగాన్ని బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ సాగించారు.


సభలో పాల్గొన్న పాస్టర్లు

సభలో పాల్గొన్న స్త్రీలు

Bishop Dr. K. john peter
UPF Founder & President

విశాఖపట్నం మధురవాడలో

యుపిఎఫ్ ఆధ్వర్యంలో 8వ స్త్రీల సహవాస కూటమి

బిషప్ డా॥ కె. జాన్ పీటర్ యుపిఎఫ్ ఆధ్వర్యంలో సిస్టర్ కె. అమృతవల్లి అధ్యక్షులుగా నున్న యుపిఎఫ్ 8వ స్త్రీ సహవాస కూటమి జరిగింది. కూటమి విశాఖనందున్న మధురవాడ జీసస్ క్రైస్ట్ ప్రేయర్ హాల్ నందు స్థానిక కాపరి డి. ఐజక్ ప్రారంభించారు. యుపిఎఫ్‌కు సంబంధించిన స్త్రీలందరూ హాజరయి బలపర్చుట ప్రతికూడికలో ఆనవాయితీగా కనబడుతుంది. నాటి ప్రసంగంలో బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ మార్త, మరియలను గూర్చి వివరించారు. ప్రభువును ఇంటికి ఆహ్వానించిన మార్త పనులలో పడిపోయినట్లు చూస్తాం. ఆవిధంగానే ప్రభువును ఆహ్వానించినవారు, ప్రభువుకొరకు బ్రతుకవలసినవారు ప్రభువును మరచి తమతమ పనులలో పడిపోతున్నారని చెప్పారు. అదెంతమాత్రమును హర్షనీయం కాదని హితవు పలికారు. మరియైతే పనులలో లేకుండా యేసు పాదాల చెంత ఉందని లేఖనాన్ని గుర్తుచేసారు. ఆ విధంగానే బైబిలున్న వారందరూ బైబిలునందున్న లేఖనాలను ఎరుగుటకు ప్రయత్నించాలి. లేఖనాలను ఎరిగిన వారు ఇంట్లోనే ఉండిపోక సువార్త చెప్పుటకు బయలువెళ్ళాలి. అపుడే ప్రభువు ఇచ్చు ఆశీర్వాదాలకు నోచుకుంటాము. ఇంట్లోనే కూర్చుని ప్రార్థిస్తే అన్నీ రావని గుర్తెరగాలి. కొందరైతే ఏమీలేదని అన్నీ సమకూరితే సువార్త చేస్తామని చెప్తుంటారు. ఆ విధంగా పలుకుట తప్పని గ్రహించాలి. సువార్త కెళ్తే అన్నీ సమకూరుతాయని తెలుసుకోవాలి. అలా వెళ్ళాలంటే ప్రభువునందు బలమైన విశ్వాసముండాలి. మార్తలా యేసును ఇంట ఉండునట్లు కాకుండా మరియలా హృదయమందుం చుకొనాలి. మార్తను గూర్చి బైబిలునందు వ్రాయబడిన దగ్గర "ఇంట చేర్చుకొనెను" అని ఉంటుంది. యేసు మన ఇంట కాదుగాని హృదయమందుండాలి అని గుర్తెరుగుట చాలా ప్రాముఖ్యమైన సంగతి. ఆలాగుననే లాజరును గూర్చి మరియకు సహోదరుడనే లేఖనాల్లో ఉంది. కాని మార్తకు సహోదరుడని లేదు. మరియ చేసినదాన్ని గూర్చి ఆలోచిస్తే ఆశ్చర్యం కలగాలి. విశ్వాసముతో ఆమె తన సహోదరుని బ్రతికించుకుంది. ఈ కూటమిలో కూడిన మీరందరూ మరియను ఆదర్శంగా తీసుకోవాలి. సేవలోను, ప్రభును ఎరుగుటలోను. ఆవిధంగా మీరంతా ఉంటే ఈ సహవాసం దేవునిలో బలపడుతుంది. మరెందరినో కలుపుకొని విస్తరిస్తుంది. మనందరికిని అనేక విధాలా ఆశీర్వాద కారణంగా ఉంటుందని చెప్తూ ముగించారు. యుపిఎఫ్ స్త్రీల సహవాస అధ్యక్షులైన సిస్టర్ కె. అమృతవల్లి ముగింపు ప్రార్థన ఉజ్జీవం ఉప్పొంగునట్లు చేసారని కూడిన స్త్రీలందరూ సంతోషంగా చెప్పారు. సిస్టర్ అమృతవల్లి తమకు అధ్యక్షులై నడిపించుట మాకెంతో ఆనందాన్నిస్తుందని ప్రకటించారు. ఆమె తమను ఎంతో ఆదరిస్తున్నారని వారందరూ సాక్ష్యమిచ్చారు. స్థానిక కాపరి డి. ఐజక్ తన బ్రతుకుకాలంలో క్రీస్తు కొరకు ఎన్నో శ్రమలను అనుభవించానని చెప్పారు. వాటన్నిటిని మరపింపజేసి ప్రభువు తనను వాడుకొంటున్న విధానాన్ని బట్టి దేవుని స్తుతించారు. బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ & యుపిఎఫ్ చెంతకు ప్రభువే తనను నడిపించి ఆదరించారని చెప్పారు. బిషప్ డా॥ కె. జాన్ పీటర్ తమను తమ కుటుంబాన్ని మరి ముఖ్యంగా సేవను ఎంతో ప్రేమిస్తారని కన్నీళ్ళ పర్యంతమై స్థానిక కాపరి డి.ఐజక్ విన్నవించారు.

హాజరయిన విశ్వాసులు

సిస్టర్ కె.అమృతవల్లి
స్త్రీల సహవాస అధ్యక్షురాలు

త్వరలో

బిషప్ డా॥**కె.జాన్‌పీటర్** ఆధ్యాత్మిక మర్మాలతో కూడిన ప్రసంగాలు పుస్తకరూపంలో క్రైస్తవనాడు పాఠకులకు ఉచితం

విజయనగరంలో స్త్రీల సహవాసంలో ప్రసంగించిన ఆశ్చర్యకర అంశాలు తదుపరి సంచికలో...

త్వరలో

విశాఖలో క్రైస్తవనాడు ప్రత్యేక కార్యాలయం కొరకు ప్రయత్నిస్తున్నాం. ప్రార్థించండి. ఆంధ్రా అంతటా బ్రాంచిలు స్థాపించుటకు కొరకు ఆశక్తి కలిగి ఉన్నాం సంప్రదించండి మీ ప్రాంతంలో మీరే క్రైస్తవనాడుకు ప్రతినిధులుగా ఉండొచ్చు.

- ఎడిటర్

✶ భక్తిహీనుల ప్రవర్తన వారిని దారితప్పించును

Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20